

చలివేంద్రం ప్రారంభం

బెల్లంపల్లి, మార్చి 23: పట్టణంలోని కాంటా చౌరస్తాలో జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం వన్‌టౌన్ సీఐ దేవయ్య ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కౌన్సిలర్ గెల్లి రాజలింగు, జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్, సభ్యులు పాల్గొన్నారు.



రంజాన్ వేళలు
ఇఫ్తార్ | 6:29
ఆదివారం
సహర్ | 4:53
సోమవారం



వంతెన నిర్మాణం కోసం సాయిల్ టెస్ట్ (ఫైల్)

వంతెన నిర్మాణానికి బ్రేక్

- మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జికి గత సర్కారు ఆమోదం
- రూ. 164 కోట్లతో నిర్మాణానికి పరిపాలన అనుమతులు
- ప్రతిపాదిత స్థలం పనికి రాదంటున్న ఎమ్మెల్యే
- సాయిల్ టెస్ట్ పూర్తయి, టెండరింగ్ దశలో నిలిచిన పనులు
- ఆలస్యమైనా మరోచోట నిర్మిస్తామని హామీ

మంచిర్యాల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల-పెద్దపల్లి జిల్లాలను కలుపుతూ గోదావరి నదిపై నిర్మించతలపెట్టిన అంతర్జిల్లా వంతెనకు బ్రేకులు పడ్డాయి. ప్రతిపాదిత స్థలం వంతెన నిర్మాణానికి ఏ మాత్రం ఆమోద యోగ్యం కాదని, బ్రిడ్జిని రద్దు చేస్తున్నట్లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ప్రకటించారు. దీంతో అర్థాంతరంగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోనున్నాయి.

దూరం తగ్గనుండటంతో....

మంచిర్యాల-అంతర్గాం మధ్య గోదావరి నదిపై వంతెన నిర్మిస్తే ప్రయాణికులకు దూరం తగ్గి, సమయం కలిసి వస్తుందనే ఉద్దేశ్యంతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదించారు. మంచిర్యాల వద్ద వంతెన నిర్మాణం చేపడితే రెండు జిల్లాల మధ్య కనీసం 40 కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశం ఉంది.

ప్రస్తుతం కరీంనగర్, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేయాలంటే గోదావరిఖని మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. మంచిర్యాల-శ్రీరాంపూర్- గోదావరిఖని వరకు వెళ్లేందుకు ట్రాఫిక్ కారణంగా అధిక సమయం వెచ్చించాల్సి వస్తోంది. వంతెన నిర్మాణం జరిగితే మంచిర్యాల నుంచి గోదావరి మీదుగా నేరుగా బసంత్‌నగర్ కరీంనగర్, హైదరా బాద్‌లకు చేరుకునే వెసలుబాటు ఉంది.

రూ.164 కోట్లతో పరిపాలన అనుమతులు

గోదావరిపై వంతెన నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.164 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి. గోదావరిపై వంతెన నిర్మాణం చేపట్టాలనే మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు విజ్ఞప్తి మేరకు 2018లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం శ్రీరాంపూర్ బహి రంగ సభకు హాజరైన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. దీంతో వంతెన నిర్మాణానికి మోక్షం కలుగగా, మొదట రూ.125 కోట్లకు పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. అనంతరం అంచనా వ్యయాన్ని రూ.164 కోట్లకు పెంచారు. ఆర్‌అండ్‌బీ అధికారులు సర్వే జరిపి, సాయిల్ టెస్టింగ్ ప్రక్రియ కూడా పూర్తి చేశారు. పనులు టెండరింగ్ దశలో ఉండగా అర్థాంతరంగా నిలిచిపోయాయి.

స్థలం ఆమోదయోగ్యం కాదని..

మంచిర్యాల వద్ద గోదావరి వంతెన నిర్మించతలపెట్టిన స్థలం ఆమోదయోగ్యం కాదనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు బ్రిడ్జిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే కొంత ఆలస్యమైనా... రెండు జిల్లాల నడుమ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతిపాదిత స్థలంలో వంతెన నిర్మిస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పవని పేర్కొంటున్నారు. కాలేజ్‌రోడ్డు ఆధారంగా వంతెన నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేశారని, ఆ రోడ్డు వెడల్పు 75 అడుగులు మించ దని, వంతెన నిర్మాణం పూర్తయితే ఇరుకు రోడ్డు కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, పైగా హై లెవల్ వంతెన కావడంతో పై ఓవర్ బ్రిడ్జి వరకు రోడ్డు ఎత్తు పెంచాల్సిన అవసరం ఏర్పడుతుందని పేర్కొ న్నారు. అందుకే ప్రతిపాదిత స్థలంలో వంతెన నిర్మాణం వద్దంటున్నానని ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన స్థలంలో కాకుండా హాజీపూర్ మండలం ముల్కల్ల-వేంపల్లి గ్రామాల మధ్య నిర్మించే యోచనలో ఉన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

వంతెన నిర్మాణం చేపట్టాలి...

రెండు జిల్లాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు గోదావరిపై హై లెవల్ వంతెన నిర్మాణం అనివార్యమని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే, ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టి, త్వరగా వంతెన నిర్మాణం జరిగేటట్లు చూడాల ని ప్రజలు కోరుతున్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 23: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు మాట్లాడుతూ ఈ నెల 24న క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వ్యాధి నివారణకు వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1445 క్షయ వ్యాధి కేసులను గుర్తించామని, 15660 మందికి పరీక్షలు చేశామన్నారు. అవగాహన ద్వారా క్షయ వ్యాధిని దూరం చేయవచ్చని తెలిపారు. సూపరింటెండెంట్ హరిశ్చందర్‌రెడ్డి, ఆర్ఎంవో భీష్మ, అధికారులు వేదవ్యాస్, శ్రీకాంత్, విజయపూర్ణిమ, నాగభూషణం, ప్రశాంత్, అల్లాడి శ్రీనివాస్, నాందేవ్, బుక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి సన్మానం

జైపూర్, మార్చి 23: పెద్దపల్లి పార్లమెంట్ కాం గ్రెస్ అభ్యర్థిగా నియమితులైన గడ్డం వంశీకృష్ణను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌ను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయ కులు సన్మానించారు. సత్యనారాయణరెడ్డి, రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మంతెన లక్ష్మణ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికుల్లాగా పనిచేసి వంశీకృష్ణను గెలిపిస్తామని పేర్కొన్నారు.

భీమారం: పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ మండలానికి రాగా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. సీనియర్ నాయకులు చేకుర్తి సత్యనారాయణరెడ్డి వంశీకృష్ణకు పూలమాలలు వేసి స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. సురేష్, అమర్‌సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కోటపల్లి, మార్చి 23: మండలంలోని అన్నారం, బోరంపల్లి, నాగంపేట, దేవుల వాడ, సిర్సా తదితర పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ మహేంద్రనాథ్, ఎంపీడీవో భూమయ్యలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులు, సౌక ర్యాలపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం తదితర పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆర్ఐ రాజలింగు పాల్గొన్నారు.

ఇసుక కుప్పలు సీజ్



శెట్‌పల్లిలో సీజ్ చేసిన ఇసుక కుప్పలు

జైపూర్, మార్చి 23: మండలంలోని శెట్‌పల్లిలో అనుమతులు లేకుండా ఉన్న ఇసుక కుప్పలను శనివారం సీజ్ చేసినట్లు తహసీల్దార్ వనజారెడ్డి పేర్కొన్నారు. 30 ట్రాక్టర్ల ఇసుకను కుప్పలుగా పోయగా సీజ్ చేసి మైనింగ్ శాఖకు అప్పగించామని ఆమె తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక, మట్టి రవాణా చేసినా నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

చెన్నూరు, మార్చి 23: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉందని, దానిని ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రవీందర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం మద్దెల భవానీ, శిరీష, ప్రసన్న, రుక్మిణి, సుజాత, మౌనిక, ప్రియాంక, రేవతి, పద్మతోపాటు మరికొందరు మహిళలు ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా చేసినందుకు వారిపై పలు సెక్షన్‌ల కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

బెల్లంపల్లి వాసికి డాక్టరేట్



కట్ల రాజశేఖర్

హుజూరాబాద్‌రూరల్, మార్చి 23: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని కన్నాల బస్తీకి చెందిన కట్ల రాజశేఖర్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను పొందారు. ఈ మేరకు ఓయూ అడిషనల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ సీపీ వర్ధాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఓయూలో ప్రొఫెసర్ జె లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో 'ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్ట్రక్చరల్ మాగ్నెటిక్ అండ్ ఎలక్ట్రికల్ ప్రాపర్టీస్ ఆఫ్ రేర్ ఎర్త్ డోప్డ్ నికెల్ కాపర్ నానోఫెరైట్స్' అనే అంశంపై మీద పరిశోధన నిర్వహించారు. రాజశేఖర్ అంతర్జాతీయ స్థాయిలోని జర్నల్స్‌లోని నాలుగు పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌కు పట్టణ వాసులు, పూర్వ అధ్యాపకులు అభినందించారు.

పాలిటెక్నిక్ లెక్చరర్లను సస్పెండ్ చేయాలి

బెల్లంపల్లి, మార్చి 23: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని భీముని వైష్ణవి మృతికి కారణమైన లెక్చరర్లు మాలతి, నాగరాజులను వెంటనే సస్పెండ్ చేయాలని ఏబీవీపీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తోటి విద్యార్థిని పుట్టినరోజు సందర్భంగా క్లాస్‌రూంలో కేక్ కట్ చేయించడం వల్ల వైష్ణవిని లెక్చరర్లు వేధింపులకు గురి చేశారని తెలిపారు. దీంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన లెక్చరర్లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేస్తామని తెలిపారు.

మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాపు



హాజీపూర్, మార్చి 23: మాజీ సర్పంచుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వేంపల్లి గ్రామానికి చెందిన డేగ బాపు నియమితులయ్యారు. శనివారం బాపును నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు దేవయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు ఇవ్వాలి

ఏసీసీ, మార్చి 23 : కాంట్రాక్టు మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పునునుసరించి నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని తెలంగాణ మున్సిపాలిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మారుతి ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరల పెరుగుతున్నందున వెంటనే నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలన్నారు. గోపాల్, రాయమల్లు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

27న తైబజార్ వేలం

బెల్లంపల్లి, మార్చి 23: పట్టణంలోని కూరగాయల సంతకు సంబంధించిన తైబజార్ వేలం పాటను ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటలకు వేలం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనాలని, వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు

కోటపల్లి, మార్చి 23: బావనపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తుగా హోలీ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు వేడుకల్లో పాల్గొని ఒకరిపై మరొకరు రంగులు చల్లుకున్నారు. హోలీ విశిష్టతపై హెచ్ఎం బుచ్చన్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. భాగ్య, రమాదేవి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్వాసిత రైతుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

నస్పూర్, మార్చి 23: జాతీయ రహదారి-63 (గ్రీన్‌ఫీల్డ్ హైవే) 2018లో ఇచ్చిన అలైన్‌మెంట్ సర్వే ప్రకారం నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం లక్సెటిపేట, హాజీపూర్ మండలాలకు చెందిన పలువురు రైతులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అధికారి అందజేశారు. బాధిత రైతులు మాట్లాడుతూ రైతులకు నష్టం కలుగకుండా పాత సర్వే ప్రకారం హైవే నిర్మాణం చేయాలని, విలువైన పంట భూములను ముంపు చేసి రోడ్లను నిర్మించవద్దన్నారు. అభివృద్ధి పేరిట విధ్వంసం సృష్టించి హైవేలను నిర్మిస్తే రేపటి తరానికి పంటలు పండించే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఇది వరకు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు తాము భూములు ఇచ్చి గోస పడుతున్నామని, మిగిలిన కొంత భూమిని కూడా కోల్పోయి రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. మళ్లీ విలువైన భూములను ఇచ్చి రెండోసారి నిర్వాసితులమయ్యే పరిస్థితిని తెచ్చుకొన్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో చేసిన సర్వే ప్రకారం హైవేను నిర్మించాలని, దానిని ఎందుకు మార్పులు చేశారని బాధిత రైతులు ప్రశ్నించారు. కొందరు రాజకీయ నేతల ఒత్తిళ్ల కారణంగా సర్వేలో మార్పులు చోటు చేసుకున్నాయని, పాత పద్ధతిలోనే హైవే నిర్మాణం చేయాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పోలీసుల నిర్బంధంతో పంట భూములను తీసుకోవాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

పిల్లలు, మహిళల సంక్షేమానికి కృషి



అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన చేస్తున్న కలెక్టర్

హాజీపూర్, మార్చి 23: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల సంక్షేమానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. వేంపల్లి, వేంపల్లి 2, పడ్తన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, మంచిర్యాల ప్రాజెక్టు సీడీపీవో విజయలక్ష్మీతో కలిసి తనిఖీ చేశారు. కేంద్రాల్లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, రిజిష్టర్‌లు, రికార్డులు పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పిల్లలు, గర్భిణీలు, కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. గర్భిణుల వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకోవడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు, కొలతలు, మానసిక స్థితిగతులను పర్యవేక్షించాలని, ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం, మందులు అందించా లన్నారు. పిల్లల చేత అక్షరాలు దిద్దించి అన్నప్రాసన చేశారు. గర్భిణీల సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరి చేత పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పడ్తన్‌పల్లిలోని నర్సరీని పరిశీలించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలను రక్షించేందుకు గ్రీన్‌మ్యాట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పీహెచ్‌సీ వార్డులను పరిశీలించి వైద్యాధికారికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే వారితో స్నేహపూర్వకంగా మెదలాలని, వేసవి కాలం అయినందున ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వడదెబ్బ సంబంధిత మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. ఎంపీడీవో మధుసూదన్, డీటీ హరిత, పోషన్ అభియాన్ జిల్లాసమన్వయకర్త రజిత, అంగన్‌వాడీ కేంద్రాల సూపర్‌వైజర్‌లు, టీచర్లు, ఎంపీవో, ఏపీవో, కార్యదర్శి వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రిన్సిపాల్ సరెండర్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 23: కలెక్టర్ ఆదేశాల మేరకు మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దమయంతిని మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీకి సరెండర్ చేశామని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ గురుకులంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వహీద అంజుం అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ ఈ నెల 17న హైద్రాబాద్‌లోని నిమ్స్‌లో మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి విచారణ అనంతరం మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్‌ను సరెండర్ చేశామని తెలిపారు.

శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర యువజన అధ్యక్షురాలిగా అక్షిత



చెన్నూరు, మార్చి 23: చెన్నూరు పట్టణానికి చెందిన మామిడి అక్షితకు శ్రీశ్రీ కళావేదిక స్థాపకుడు, చైర్మన్ కత్తిమండ ప్రతాప్ రాష్ట్ర యువజన అధ్యక్షు రాలుగా నియమించారు. అక్షిత మాట్లాడుతూ 2022లో తన స్వీయ రచన సిరామృతం ముద్రణతో పరిచయమైన కళాకారుల వేదిక ఇప్పుడు రాష్ట్ర స్థాయి వరకు తీసుకువెళ్లడం సంతోషంగా ఉంద న్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అశ్విని, రాష్ట్ర కార్యదర్శులుగా సుగుణ, రేణుకలు నియమితులయ్యారు.

బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గోమాస శ్రీనివాస్

నెన్నెల, మార్చి 23: నరేంద్రమోదీని మరోసారి ప్రధాన మంత్రిని చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గొమాస శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని నందులపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు శైలెందర్‌సింగ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ఒకే కుటుంబం నుంచి రెండు ఎమ్మెల్యే, ఒక ఎంపీ టికెట్లు ఇచ్చి కుటుంబ పాలనను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల్లో బీజేపీకి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన వంద మంది బీజేపీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెం కటకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, నాయకులు కమల, ప్రదీప్, సాయికృష్ణ, సాయినివాస్, సతీష్ పాల్గొన్నారు.

పార్టీ మండల ఉపాధ్యక్షులుగా శేఖర్, ఎనగంటి శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొట వంశీ, యాదగిరి, కార్యదర్శులుగా కొంగుండ రాజు, రాకేష్, బీజేవైఎం అధ్యక్షుడిగా సాయికిరణ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా మోర్చా అధ్యక్షులుగా నల్లి తిరుపతి, ధరావత్ శంకర్, శేఖ్ అక్బర్, అంగలి సుకన్యలను ఎన్నుకున్నారు.

ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలి

భీమారం, మార్చి 23: వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని ఎంపీడీవో రాధా పేర్కొన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పరిశుభ్రమైన నీటిని అందించాలని సూచించారు. పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. క్లోరినేషన్ కిట్‌లను అందజేశారు. ఎంపీవో సతీష్‌రెడ్డి, ఇంజనీర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ

మందమర్రిటౌన్, మార్చి 23: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలవడం ఖాయమని, బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతు అవుతుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీవివేక్‌లు పేర్కొన్నారు. శనివారం రాత్రి మందమర్రిలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ఖజానా ఖాళీ అయ్యిందని, పెద్ద ఎత్తున కుంభకోణాలు చేశారని, వాటి నుంచి కేసీఆర్ కుటుంబాన్ని ఎవరు కాపాడలేరన్నారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అందరు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, దీంతో ఏం చేయాలో తెలియక బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నాయకులు అబ్దుల్ అజీజ్, గుడ్ల రమేష్, మంద తిరుమల్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

పట్టణంలోని మార్కెట్ ఏరియాలో గల అస్రా మసీదులో శనివారం రాత్రి రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. అస్రా మసీదు పెద్దలు ఇసాక్, లతీఫ్, గులామ్, అబ్దుల్ అజీజ్, జావేద్‌ఖాన్, జాకీర్ పాల్గొన్నారు.

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీవివేక్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలును ముస్లింలు సన్మానించారు. అనంతరం మసీదులోని సమస్యలను విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సమస్యల పరిష్కారంతోపాటు మసీదు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఏ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంగీత ఏ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ ఏ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఏ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

వరంగల్ · నిజామాబాద్ · ఖమ్మం · మహబూబ్‌నగర్ · మెదక్ · రంగారెడ్డి · కరీంనగర్ · నల్గొండ · రాయచూర్

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ · ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ · ఎ.ఎం.బి. - గచ్చిబౌలి · సినీ ప్లానెట్ - కొంపల్లి · సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట · ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ · ఫోరం మాల్ - కూకట్‌పల్లి · ఏషియన్ రాధిక - కాప్రా · ఆర్.కె. - బంజారాహిల్స్ · ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ · ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ · ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి · గలేరియా - పంజాగుట్ట · శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ · ఐకాన్ - హైటెక్‌సిటీ · సినిమాస్ - బాలానగర్ · పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ · సినీటౌన్ - మియాపూర్ · ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి · రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి · అట్రియమ్ - గచ్చిబౌలి · జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి · ఎస్2 నోమ - మల్లాపూర్ · మూవీటైమ్ - కావాడిగూడ · జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ · ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి · ఎం.పి మాల్ - కాచిగూడ · ప్రైమాల్ - సనతనగర్ · జిఎస్ఎమ్ - మదీనగూడ · టివోలి - సికింద్రాబాద్ · నెక్లెస్ సత్యం - కావాడిగూడ · విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ · అశోకా మాల్ - కూకట్‌పల్లి హై ఐంక్షన్ · శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ · మంజీరామాల్ - కూకట్‌పల్లి · షా షౌనేషా - చింతల్ · సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి · లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ · మంత్రామాల్ - అత్తాపూర్ · మూవీమాక్స్ - మల్లాలి · సుధా - శాలిబండ · జె.పి.సినిమాస్ - చందానగర్ · డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ · మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

BHUVANESHWARI PICTURES

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ · ప్రసాద్స్ నెక్లెస్ రోడ్ · AMB గచ్చిబౌలి రోడ్ · టివోలి · ఏషియన్ సినిమార్ట్ ఆర్.సి.పురం · ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్
PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి | సెంట్రల్ - పంజాగుట్ట · ఇనార్బిట్ - మాదాపూర్ | ఎల్&టి - పంజాగుట్ట · ఐకాన్ - మాదాపూర్ | ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి · అట్రియమ్ - గచ్చిబౌలి | ఆర్.కె - బంజారాహిల్స్ · ముసారాంబాగ్ | ఎర్రమంజిల్ | ఎస్2 - మల్లాపూర్
INOX: జివికె - బంజారాహిల్స్ | ఎంపి మాల్ - కాచిగూడ · జిఎస్ఎమ్ - మదీనగూడ | నెక్లెస్ - కావాడిగూడ
MIRAJ: శాలిని శివాని - కొత్తపేట | ఎపిఎ సెంట్రల్‌మాల్ · బాలానగర్ | సినీటౌన్ - మియాపూర్ | రాఘవేంద్ర · మల్కాజ్‌గిరి | గీత - చందానగర్
Cinepolis: సినీపోలిస్ - మల్కాజ్‌గిరి | డిఎస్ఎల్ - ఉప్పల్ · మంత్రా - అత్తాపూర్ | సుధా - శాలిబండ
ASIAN: రాధిక - కాప్రా | సినీస్క్వేర్ - ఉప్పల్ | ఎమ్ క్యూబ్ - అత్తాపూర్ · సినీప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | స్వప్న - కూకట్‌పల్లి | ఎంజెఆర్ ముక్తా ఎ2 - నార్సింగి
SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ · ఆర్తి 70ఎంఎం ఏ/సి - సంఘీనగర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినిప్లెక్స్ ఏ/సి - మూసాపేట్ 11.15am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am · శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am · ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am · సినిమాస్ - బాలానగర్ 4.40pm · ఎస్2 నోమ - మల్లాపూర్ 1.05pm · రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm · ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm · జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm
కళారత్న మూవీస్ 7815971127/9848026739

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినిప్లెక్స్ ఏ/సి - మూసాపేట్ 11.15am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm · జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 1.15pm · నెక్లెస్ సత్యం - కావాడిగూడ 4.15pm
శ్రీకృష్ణ 70ఎంఎం ఏ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am · ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 6.05pm · ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm · ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.15pm · సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm · ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.30pm · ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.20pm · గలేరియా - పంజాగుట్ట 1.50pm · ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm · పివిఆర్ - ఎర్రమంజిల్ 5.45pm · ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 7.40pm · అట్రియమ్ - గచ్చిబౌలి 4.50pm · ఎస్2 నోమ - మల్లాపూర్ 7.15pm · జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm · నెక్లెస్ సత్యం - కావాడిగూడ 10.50pm · అశోకా మాల్ - కూకట్‌పల్లి 2.00pm · ఎంపి మాల్ - కాచిగూడ 4.55pm
DISTRIBUTION BY PVR INOX PICTURES

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

బెల్లంపల్లి, మార్చి 23 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఏసీపీ రవికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని పాతబస్టాండ్ నుంచి బెల్లంపల్లి రైల్వేస్టేషన్ వరకు కేంద్ర బలగాలు, పోలీసులతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. రౌడీషీటర్లు, నేరస్తులను బైండోవర్‌లు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పూర్తిస్థాయి భద్రత చర్యలు చేపడుతున్నామన్నారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



ఏసీసీ, మార్చి 23: జర్నలిస్టు డిమాండ్స్ డేను ఐబీ చౌరస్తాలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డేగ సత్యం, పింగిళి సంపత్‌రెడ్డిలు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమాన్ని, మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టుల భద్రత, స్వేచ్ఛ కోసం చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. మీడియాకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు కాశం సతీష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మద్యం షాపుల్లో ప్లాస్టిక్ గ్లాసుల స్వాధీనం

నస్పూర్, మార్చి 23: నస్పూర్, సీసీసీ, శ్రీరాంపూర్ ఏరియాల్లోని మద్యం దుకాణాల్లో శనివారం మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేసి ప్లాస్టిక్ గ్లాసులను, సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 ద్వారా నిబంధనలు పాటించని మూడు మద్యం షాపుల యజమానులకు రూ.7 వేల జరిమానా వేసినట్లు కమిషనర్ సతీష్ తెలిపారు. 75 మైక్రాన్ కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ ను ఎవరూ వినియోగించవద్దని, ఉపయోగించే వారిపై చర్యలు ఉంటాయన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



నెన్నెల, మార్చి 23: మండల కేంద్రంలోని లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం 8వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటాపాటలతో ఉల్లాసంగా గడిపారు. పాటలపై చిన్నారుల స్టెప్పులకు తోటి పిల్లల కేరింతలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. ఎంఈవో మహేశ్వర్‌రెడ్డిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కరస్పాండెంట్ మద్దెర్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కొండపర్తి వెంకటేష్, పేరెంట్స్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడా

కాసిపేట, మార్చి 23: లంబాడితండా (డీ) గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, చిరుధాన్యాలు, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అనంతరం పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, ఆయాలు పాల్గొన్నారు.

రైలు కింద పడి వృద్ధుడి ఆత్మహత్య

ఏసీసీ, మార్చి 23: మంచిర్యాల బృందావన్ కాలనీకి చెందిన మాటేటి రాజయ్య (66) అనే సింగరేణి రిటైర్డు కార్మికుడు శనివారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలతో మద్యానికి బానిసైన రాజయ్య జీవితంపై విరక్తి చెంది మంచిర్యాల-పెద్దంపేట రైల్వేస్టేషన్‌ల మధ్య గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్‌పీ ఎస్‌ఐ సుధాకర్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ సంపత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గడ్చిరోలిలో మూడు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారుల సమావేశం



గడ్చిరోలిలో సమావేశమైన పోలీసు అధికారులు

ఏసీసీ, మార్చి 23: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ సరిహద్దులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మావోయిస్టులను కట్టడి చేయడం, పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించడం లక్ష్యంగా వ్యూహరచన చేస్తున్నారు. శనివారం గడ్చిరోలి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ అంకిత్ గోయల్ క్యాంపు కార్యాలయంలో మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల పోలీస్ ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్ (ఐజీ) ఎం శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టు కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై చర్చించారు. ప్రధానంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా పెంచాలని, సంబంధిత సమాచారాన్ని మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత పోలీసులు చేరవేసుకో వాలని నిర్ణయించారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతా ల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీ తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు. పోలీస్ ఉన్నతాధికారులు సీఆర్‌పీఎఫ్ డిఐజీ (ఆపరేషన్) జగదీష్ ఎన్ మీన, ఐపీఎస్ అధికారులు నిఖిల్ పింగ్లే, ఎస్పీ గోండియా, కిరణ్‌కరే, ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్‌కుమార్, డీసీపీ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న డీఆర్‌డీవో కిషన్

మందమర్రిరూరల్, మార్చి 23 : ఉపాధిహామీ పనులను శనివారం డీఆర్‌డీవో కిషన్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు నాణ్యతతో చేయాలన్నారు. వేసవిలో కూలీలు జాగ్రత్తగా ఉండాలని, నీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు దగ్గరగా ఉంచుకోవాలని, ఉదయం పనులను ముగించుకోవాలని సూచించారు. పులిమడుగులో ఉపాధిహామీ పథకంలో చేపట్టిన నీటి కుంటను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు లేని వారు బీఎల్‌వోలను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. అనంతరం బొక్కలగుట్టలోని నర్సరీని పరిశీలించి మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఎంపీడీవో రాజేశ్వర్, నోడల్ అధికారి సదానందం, ఏపీవో రజియాసుల్తానా, ఈసీ రఘు, తిరుమల్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించారు. ఎంపీడీవో రాజేశ్వర్, నోడల్ అధికారి సదానందం, ఏపీవో రజియా, ఈసీ రఘు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 23: మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడడమే భగత్‌సింగ్‌కు ఘనమైన నివాళి అని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవిలు అన్నారు. శనివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ముగ్గురు చేసిన పోరాటం మరువలేనిదన్నారు. అలాంటి పోరాటమే దేశంలో ఉన్న పాలక మతోన్మాద బీజేపీ ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, జోగుల మల్లయ్య, చంద్రశేఖర్, ఖలీందర్ అలీఖాన్, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, పౌలు, వెంకటేశం, శంకరయ్య, రవీందర్, మాణిక్యం, బాపు, దుర్గరాజ్, సాంబయ్య, సారంగపాణి, శ్రీనివాస్, రాజేశం, సాంబయ్య, రాయమల్లు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలోని ఐబీ చౌరస్తాలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, తోకల రాకేష్, నాయకులు సత్యనారాయణరెడ్డి, వెంకన్న, రాములు, సురేష్, లక్ష్మీ, సుగుణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో పీడీఎస్‌యూ నాయకులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్‌కుమార్,పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ, నాయకులు, రెడ్డి చరణ్, సంధ్య, శ్రావణి,మహేష్, శివ పాల్గొన్నారు.

కాసిపేట: సోమగూడెంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి , మాజీ ఉపసర్పంచు కనుకుల రాకేష్, మల్లేష్, రాజకుమారి, వినోద్, సాయిపున్నం, శ్రీనిత, లక్ష్మీ, లింగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 23: పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌బీహెచ్‌వీ పాఠశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్ష గదులు, సీసీ టీం రూమ్, పరీక్ష కేంద్రం పరిసరాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 52 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

సజావుగా పదో తరగతి పరీక్ష

ఏసీసీ, మార్చి 23: పదో తరగతి పబ్లిక్ పరీక్ష జిల్లాలో శనివారం సజావుగా జరిగింది. గణితం పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 9298 మందికి 9274 మంది హాజరు కాగా 24 మంది గైర్హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ విద్యార్థులు 225 మందికి 214 మంది హాజరు కాగా 11 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 9523 మందికి 9488 మంది హాజరు కాగా 35 మంది గైర్హాజరయ్యారు. హాజరైన వారు 99.63 శాతం. కలెక్టర్ బదావత్ సంతోష్ జిల్లా కేంద్రంలోని ఆర్‌బీహెచ్‌వీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అలాగే డీఈవో యాదయ్య 5 పరీక్ష కేంద్రాలను, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ 3 పరీక్ష కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 20 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా జరిగింది.

సమయపాలన పాటించేలా చూడాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 23: భాగ్యనగర్ రైలు సమయానికి నడిచేలా చూడాలని జాతీయ విద్యార్థి సమాఖ్య నాయకుడు చేరాల వంశీ పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భాగ్యనగర్ రైలు రోజు ఆలస్యంగా నడుస్తుండడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైలు సమయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కారు ఆటో ఢీ... ఒకరికి గాయాలు

మందమర్రిటౌన్, మార్చి 23 : పట్టణంలోని జాతీయ రహదారి కేకే2 సంత రోడ్డు వద్ద శనివారం కారు ఆటో ఢీకొన్న సంఘటనలో రెబ్బనకు చెందిన కోట మహేందర్‌కు గాయాలయ్యాయి. బెల్లంపల్లి నుంచి మంచిర్యాల వైపు ఆటో , కారు వెళ్తుండగా కారు అదుపు తప్పి ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న మహేందర్‌కు గాయాలయ్యాయి. కారు డివైడర్‌ను ఢీకొని నుజ్జునుజ్జయ్యింది. పోలీసులు క్రేన్ సహాయంతో కారును తొలగించారు.

కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

ఆసిఫాబాద్, మార్చి 23: జర్నలిస్టులపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రసహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఎదుట టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులు సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. అంతకు ముందు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజకీయపార్టీల నాయకులు లోకేష్, రమేష్, జర్నలిస్టులు రహెమాన్, సతీష్, ప్రకాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను సత్కరించిన ఏఎస్పీ



పోలీసులను సత్కరిస్తున్న అడిషనల్ ఎస్పీ ప్రభాకర్

ఆసిఫాబాద్, మార్చి 23: జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహిస్తున్న జిల్లాపోలీసు గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని శనివారం ఏఎస్పీ ప్రభాకర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ శిక్షణ పొందిన పోలీసు సిబ్బంది నేర్చుకున్న మెలకువలను విధులలో వినియోగించాలన్నారు. వారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండాలని, మావోయిస్టు కదిలికలపై ప్రత్యేక నిఘాకోసం ఈశిక్షణ ఎంతో ఉప యోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సీఐలు రాణాప్రతాప్, సతీష్, ఆర్ఐ పెద్దన్న, ఆర్ఎస్సై సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి వృద్ధుడి ఆత్మహత్య

ఏసీసీ, మార్చి 23: మంచిర్యాల బృందావన్ కాలనీకి చెందిన మాటేటి రాజయ్య (66) అనే సింగరేణి రిటైర్డు కార్మికుడు శనివారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలతో మద్యానికి బానిసైన రాజయ్య జీవితంపై విరక్తి చెంది మంచిర్యాల-పెద్దంపేట రైల్వేస్టేషన్‌ల మధ్య గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్‌పీ ఎస్‌ఐ సుధాకర్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ సంపత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అర్ధాంతరంగా నిలిచిన రోడ్డు పనులు



లింగాపూర్- అల్లీపూర్ గ్రామాల మధ్య రోడ్డుపై పోసిన కంకర

దండేపల్లి, మార్చి 23: మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా కాంట్రాక్టర్, అధికారుల అలసత్వం కారణంగా నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. మండలంలోని లింగాపూర్ నుంచి అల్లీపూర్, గుడిరేవు వరకు, దండేపల్లి ఆంధ్రకాలనీ నుంచి నర్సాపూర్, కన్నెపల్లి ప్రధాన రహదారి నుంచి కన్నెపల్లి వరకు నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణాలను కాంట్రాక్టర్ కంకర పోసి నెలలు గడుస్తున్నా పనులు ముందుకు సాగడం లేదు. కంకర తేలిన రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

● సందర్శించిన కోనేరు కృష్ణారావు, రావి శ్రీనివాస్



నిరాహార దీక్షలో పాల్గొన్న కృష్ణారావు, రావి శ్రీనివాస్, లారీ అసోసియేషన్ సభ్యులు

కాగజ్‌నగర్, మార్చి 23: ఎస్పీఎం యాజమాన్యం వ్యవహరిస్తున్న మొండివైఖరి నశించాలని కోరుతూ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్‌బాబు ఆధ్వర్యంలో శనివారం సభ్యులు నిరాహారదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా అధ్యక్షుడు కిషోర్‌బాబు మాట్లాడుతూ ఎస్పీఎం యాజమాన్యం ఒంటెద్దు పోకడలు పోతోందన్నారు. ఈనెల6 నుంచి సమ్మెబాట పట్టినా యాజమాన్యం పట్టువీడటం లేదన్నారు. ఈ నిరాహార దీక్షను జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గఇన్‌చార్జీ రావిశ్రీనివాస్ సందర్శించి మద్దతుపలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్పీఎం యాజమాన్యం వెంటనే లారీ అసోసియేషన్‌తో చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

అటవీశాఖ కార్యాలయం ఎదుట గిరిజనుల ఆందోళన



అటవీ శాఖకార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గిరిజనులు

బెజ్జూరు, మార్చి 23: మండలంలోని హేటిగూడ గ్రామ గిరిజనులు శనివారం మండలకేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. గ్రామానికి చెందిన తలండి లక్ష్మయ్యను శుక్రవారం సాయంత్రం రేంజ్‌అధికారి దయాకర్ కొట్టాడని ఆరోపిస్తూ గ్రామస్థులు ఆందోళన చేశారు. హేటిగూడ మూలమలుపు వద్ద తాత్కాలిక గుడిసె వేసుకొని కిరాణకొట్టు నడుపుతున్న తనను సిబ్బందితో అటువైపు వచ్చిన రేంజ్‌అధికారి గుడిసె తొలగించి కొట్టాడని లక్ష్మయ్య పేర్కొన్నాడు. రేంజ్‌అధికారి బయటకి రావాలంటూ నినాదాలు చేశారు. వీరి ఆందోళనకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. సుమారు గంటపాటు ఆందోళన చేపట్టినప్పటికీ అటవీఅధికారులు, గిరిజనులమధ్య రాజీ కుదరక పోవడంతో ఇరువర్గాలు పరస్పరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.

లక్ష్యం.. నిర్లక్ష్యం

పెంచికలపేట, మార్చి 23: ప్రభుత్వం హరితహారంలో భాగంగా మొక్కలు నాటాలనే లక్ష్యంతో గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేస్తోంది. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వలక్ష్యం ఆదిలోనే నీరుగారి పోతోంది. మండలంలోని మురళీగూడ గ్రామ పరిధిలోని నర్సరీలో సరైన నిర్వహణ లేక మొక్కలు ఎండిపోయాయి. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే తప్ప నర్సరీలో మొక్కలు హరితహారానికి సిద్ధం కావని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మురళీగూడ నర్సరీలో ఎండిపోయిన మొక్కలు

అధ్వానంగా ఆర్అండ్‌బీ రోడ్డు



గుంతలమయంగా మారిన కాగజ్‌నగర్-సిర్పూర్(టి)- కౌటాల రోడ్డు

సిర్పూర్(టి), మార్చి 23: సిర్పూర్(టి), కౌటాల, బెజ్జూరు, కాగజ్‌నగర్ ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్డుపై రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి గుంతల్లోకి నీరుచేరి రోడ్డంతా చెడిపోతోంది. ఇంత జరుగుతున్నా పట్టించు కున్న నాథుడే లేడు. ఈ రోడ్డు గుండా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు వెళ్లినప్పటికీ రోడ్డుపరిస్థితిని పట్టించు కోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిద్దాం



అప్పారి వెంకట స్వామి వర్ధంతి సభలో పాల్గొన్ననాయకులు

కాగజ్‌నగర్, మార్చి 23: టీఎస్‌యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిద్దామని టీఎస్‌యూటీఎఫ్ జిల్లాఅధ్యక్షురాలు వైద్యశాంతి కుమారి అన్నారు. శనివారం అప్పారి వెంకటస్వామి 25వవర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమెమాట్లాడారు. సంఘ బలోపేతానికి ఆయన ఎనలేనిసేవలు చేసినట్టు తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దామన్నారు. సమావేశంలో నాయకులు సుచిత్ర, సునీత, నయీం, గోపి, రవి పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

కాగజ్‌నగర్, మార్చి 23: కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం మద్యం దుకాణాలపై టాస్క్‌ఫోర్సు ప్రత్యేకబృందం ఆకస్మికంగా దాడులు నిర్వహించింది. రాష్ట్రటాస్క్‌ఫోర్సు (ఎస్టీఎఫ్) ఈఎస్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సీఐ చంద్రశేఖర్, ఎస్సై భరత్‌కుమార్ దాడులు నిర్వహించారు. పెట్రోలుపంపు ఏరియాలోని మద్యం దుకాణంలో కల్తీ మద్యం లభ్యమైంది. 15చీఫ్‌లిక్కర్ మద్యం బాటిళ్ల(180ఎంఎల్)లో కల్తీ చేసినట్టు అధికారుల తనిఖీల్లో తేలింది. ఈ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు.

కుష్టు వ్యాధి నివారణకు సహకరించాలి

వాంకిడి, మార్చి 23: కుష్టువ్యాధి నివారణకు ప్రతిఒక్కరు సహకరించాలని ఆరోగ్య శాఖ విస్తరణాధికారి రవిదాస్ అన్నారు. కుష్టు వ్యాధిని గుర్తించడంలో భాగంగా శనివారం వాంకిడి, తేజాపూర్, తేజిగూడ, జైత్‌పూర్, బోర్దాగ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. ఈనెల 24వరకు అన్నిగ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది కృపవాణి, కృష్ణకుమారి, స్వప్న, మమత, తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ 93వ వర్ధంతి



వర్ధంతిలో పాల్గొన్న నాయకులు

రెబ్బెన, మార్చి 23: భగత్‌సింగ్ 93వ వర్ధంతిని శనివారం రెబ్బెనలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు చాపిడి పురుషోత్తం మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయాల కోసం అంతా కృషిచేయాలన్నారు. బ్రిటిష్‌సామ్రాజ్యాన్ని గడగడలాండించిన మహానీయుడు భగత్‌సింగ్ అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కృష్ణ, సహాయకార్యదర్శులు చాపిడి శివ, చాపిడి తిరుపతి, మండల నాయకుడు చాపిడి రవితేజ తదితరులు పాల్గొన్నారు.



26న జంబుగలో పండ్ల తోటల వేలం

ఆసిఫాబాద్, మార్చి 23: ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని కాగజ్‌నగర్ మండలం జంబుగ ఉద్యాన నర్సరీ(హెచ్ఎస్‌టీసీ)లోని సపోట, మామిడి, నిమ్మతోటలను ఈనెల 26న వేలం వేయనున్నట్లు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వ్యాపారులు, సంస్థలు ఈ నెల 26న ఉదయం 11గంటలకు ఐటీడీఏ నర్సరీలో జరిగే వేలంపాటలో పాల్గొనాలన్నారు. వివరాలకు ప్రాజెక్టు హార్టికల్చర్ ఆఫీ సర్ సుధీర్‌కుమార్, సాంకేతిక అధికారి సాయిరాజ్‌ను సంప్రదించాలన్నారు.

దైవం పట్ల భక్తి భావం కలిగి ఉండాలి

- జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎంవీ రమేష్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎం వీ రమేష్

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 23: ప్రతిరోజు ధ్యానం చేస్తూ చెడు ఆలోచనలను రానివ్వకుండా సత్ప్రవర్తనతో దైవభక్తి కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి, జిల్లా న్యాయసేవాధికార సంస్థచైర్మన్ ఎంవీ రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రత్యేక సబ్ జైలులో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి జైలు సూపరింటెం డెంట్ ప్రేమ్‌కుమార్, లీగల్‌ఎయిడ్ డిఫెన్స్‌కౌన్సిల్ అధికారి డి వెంకటేశ్వర్లు, ఎండీ అంజనీదేవితో కలిసి ఖైదీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో తెలిసో తెలియకో తప్పులు చేసి జైలులో ఉన్నవారు, న్యాయవాదిని నియమించుకునే స్తోమతలేని వారు న్యాయసేవాధికార సంస్థనుంచి ఉచితన్యాయసహాయాన్ని పొందవచ్చని అన్నారు. జైలు సూపరింటెండెంట్‌కు వివరాలు తెలుపుతూ న్యాయసేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఖైదీల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జైలుపరిసరాలను పరిశీలించారు. బ్రహ్మకుమారి ఆర్తి ఖైదీలకు మెడిటేషన్‌పై శిక్షణ ఇచ్చారు.

అడవుల రక్షణకు ఫైర్‌లైన్స్


అటవీ ప్రాంతంలో ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేస్తున్న అధికారులు

అగ్ని ప్రమాదాల నివారణకు అటవీశాఖచర్యలు

బీడీ, చుట్ట తాగకుండా కాపరులకు ఇతరులకు అవగాహన

మొక్కలు, వన్యప్రాణుల రక్షణే ధ్యేయంగా అధికారులు

బెజ్జూరు, మార్చి 23: వేసవి కాలం సమీపిస్తుండటంతో అడవుల్లో వన్యప్రాణులతో పాటు అటవీ సంపదకు ముప్పు పొంచి ఉంటుంది. దీంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. ఒకవేళ ప్రమాదం జరిగినా ఎక్కువ నష్టం వాటిల్లకుండా ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ విధానం సత్ఫలితాలనిస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో 6,04,172ఎకరాల్లో అడవి విస్తరించి ఉంది. కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డివిజన్ల పరిధిలో మొత్తం 11 రేంజ్‌లు, 79సెక్షన్లు, 245 బీట్లు, 846కంపార్టుమెంట్లు ఉన్నాయి. సాధారణంగా వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ. అడవుల్లో ఆకులన్ని రాలి ఉండటంతో ఎవరైనా నిప్పు పెడితే అడవంతా తగలబడే అవకాశం ఉంటుంది. దీంతో ఈ నష్టాన్ని నివారించడానికి అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేసే విధానం..

వేసవి కాలంలో చెట్ల ఆకులు రాలిపోతుంటాయి. అటవీ ప్రాంతాలకు పశువులను తీసుకొని వెళ్లిన పశువుల కాపరులు, తునికాకు సేకరణకు వెళ్లిన కూలీలు, వంట చెరుకు కోసం వెళ్లే రైతులు లేదా ఇతరులు ఎవరైనా బీడీలు, చుట్టలు తాగి పడేస్తే ఎండిన ఆకులు అంటుకొని మంటలు వ్యాపించి అడవులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. దీంతో చెట్లు కాలిపోవడంతో పాటు వన్యప్రాణులకు సైతం ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. వన సంపదను కాపాడుకునేందుకు అటవీశాఖ ఫైర్ లైన్స్ ఏర్పాటు చేస్తోంది. కాలిబాటలో ఐదు మీటర్ల వెడల్పుతో వీటిని ఏర్పాటు చేస్తారు. చుట్టు పక్కల ఉన్న ఎండిన ఆకులు ఈ బాటలో పరిచి నిప్పు పెడతారు. ఒకవేళ ప్రమాదవశాత్తు నిప్పంటుకున్నా ఈ దారుల వరకే మంటలు వ్యాపించి ఆగిపోతాయి. మిగితా ప్రాంతానికి మంటలు వ్యాపించకుండా ఫైర్‌లైన్స్ అరికడుతుంది. ఇలా జిల్లా వ్యాప్తంగా ప్రతి వేసవి కాలంలో అడవుల సంరక్షణకు అటవీ అధికారులు ముందస్తు చర్యలు చేపడుతుంటారు. అడవుల్లో వేసవిలో రాత్రి, పగలు తేడాలేకుండా అగ్నిప్రమాదాలు జరక్కుండా అధికారులు గస్తీ నిర్వహిస్తారు.

ముందస్తు చర్యలు చేపడుతున్నాం..

దయాకర్, రేంజ్ అధికారి, బెజ్జూరు



అటవీప్రాంతంలో అగ్నిప్రమాదాలు జరక్కుండా ఉండేందుకు ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేశాం. అటవీ ప్రాంత గ్రామాల్లో అడవుల్లో నిప్పు పెట్టకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. అటవీ ప్రాంతాలకు వెళ్లే కాపరులకు బీడీలు, చుట్ట అంటించకూడదని జాగ్రత్తలు సూచిస్తున్నాం. అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. మానవ నిర్లక్ష్యం కారణంగా వేసవి కాలంలో అటవీ సంపదకు తీరని నష్టం వాటిల్లుతోంది. అటవీప్రాంతంలో మంటలు ఏర్పడితే జీవరాశులతోపాటు మొక్కకు నష్టం వాటిల్లుతుంది.

శాటిలైట్‌తో నిరంతరం సమాచారం..

అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటే వెంటనే సమాచారం అందించేందుకు అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో ఫైర్ కంట్రోల్‌రూం ఏర్పాటు చేశారు. శాటిలైట్ ద్వారా వచ్చే సమాచారాన్ని తక్షణమే అటవీ అధికారులకు సమాచారాన్ని చేరవేస్తోంది. జిల్లాలో ఎక్కడైనా అడవిలో మంటలు చెలరేగితే ఆ ప్రాంతానికి తక్షణమే సమాచారం అందించే వీలుంటుంది. దీంతో అధికారులు అప్రమత్తమై ఆయా ప్రాంతానికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకవస్తారు. కంట్రోల్ రూం వేసవిలో 24గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా కంట్రోల్ రూంకు తక్షణమే సమాచారం అందేలా ఏర్పాటు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ


జైనూరు బాలాజీ నగర్‌లో పౌష్టిక ఆహారం పంపిణీ చేస్తున్న సూపర్ వైజర్ పింటుబాయి


రెబ్బెనలో సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు

వాంకిడి, మార్చి 23: మండలంలోని ఇందాని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషన్‌పక్వాడ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అందించాల్సిన పౌష్టిక ఆహారంపై ఆయాకేంద్రాల అంగన్ వాడీటీచర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చంద్రకళ, భాగ్యలక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: ఐసీడీఎస్‌లో కొద్ది రోజుల నుంచి కొనసాగుతున్న పోషణపక్షం కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా చివరిరోజు మండలంలోని షేకుగూడ, బాలాజీ నగర్, విహికర్ సెక్షన్‌కాలనీ తదితర గ్రామాల్లో పోషణ పక్షంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పింటు బాయి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికఆహారం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు అంగన్‌వాడీలు పంపిణీచేస్తున్న వాటిని సకాలంలో తీసుకుంటు పరిపుష్టిగా తయారు కావాలని సూచించారు. ఆయాగ్రామాల్లో కార్యక్రమంలో భాగంగా రుచికరమైన వంటకాలు తయారు చసి గర్భిణులకు వడ్డించారు.

చింతలమానేపల్లి: పౌష్టికఆహారంతోనే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని రన్‌వెల్లిగ్రామంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లీబిడ్డఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ శంకరమ్మ, వీవో అధ్యక్షురాలు రూప, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండలంలోని లంబాడీగూడ, సలుగుపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి, సూపర్‌వైజర్ కరుణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో సురేఖ మాట్లాడుతూ చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, కొర్రలతో కూడిన వంటలను ఆహారంగా తీసుకుంటే రక్తహీనత సమస్య అధిగమించవ చ్చన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అనసూర్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, పాల్గొన్నారు.

రెబ్బెన: సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకుంటేనే మెరుగైన ఆరోగ్యంతో గడపవచ్చని ఐసీడీఎస్ సూపర్ వైజర్లు తిరుపతమ్మ, విజయలక్ష్మి అన్నారు. శనివారం రెబ్బెనలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్షోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గర్భిణులు క్రమం తప్పకుండా పోషణతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. సమావేశంలో కార్యదర్శి పుష్పలత, అంగన్వాడీటీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు: ఎమ్మెల్యే కోవ లక్ష్మి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్, మార్చి 23: కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్యనాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఆత్రం సక్కును ప్రకటించిందని మొక్కవోని దీక్షతో ప్రతికార్యకర్త కంకణబద్ధులై గెలుపునకు కృషి చేయాలని అన్నారు. పల్లెల్లో ప్రతిరోజు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమంపై చర్చించాలన్నారు. అవకాశవాదులు పార్టీని వీడినప్పటికీ ఎలాంటి నష్టం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీలు మల్లికార్జున్, సౌందర్య, మోతీరాం, నాయకులు సరస్వతీ, పోచయ్య, శ్రీనివాస్, ఇంతియాజ్‌లాలా, అబ్దుల్లా, అలీబీన్ అహ్మద్, రవి, ఎత్తేశ్యాం, సంజీవ్, షైమద్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్, ఆత్రం సక్కు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్, ఆత్రం సక్కు

కాగజ్‌నగర్, మార్చి 23: కాగజ్‌నగర్ సర్‌సిల్క్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండే విఠల్ మాట్లాడుతూ ఎంతో నిష్ఠతో రంజాన్ పండుగలో ముస్లింలు ఉపవాసం చేస్తారన్నారు. అనంతరం పట్టణంలోని హోలీసంబరాల్లో పాల్గొన్నారు.

ఎన్నికల సమన్వయకర్తగా దండే విఠల్

బీఆర్ఎస్ పార్టీ సిర్పూరు ఎన్నికల సమన్వయకర్తగా ఎమ్మెల్సీ దండే విఠల్‌ను ఎన్నిక చేసినట్టు శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. త్వరలో జరిగే ఎంపీ ఎన్నికలకు బీఆర్ఎస్ బలోపేతానికి అంతా కృషి చేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెల్పించాలని పేర్కొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ

పెంచికలపేట, మార్చి 23: మండల ఎంపీడీవోగా పెద్దపూడి అల్బర్ట్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో గంగాసింగ్ నుంచి శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఎంపీడీవోను సత్కరించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

వాంకిడి, మార్చి 23: మండలకేంద్రంలోని అజాం కిరాణ దుకాణంలో శనివారం తనిఖీలు నిర్వహించగా 50కిలోల పీడీఎస్ బియ్యం లభించినట్లు గిర్దావర్ మాజీద్ తెలిపారు. కిరాణ దుకాణంలో నిల్వ ఉన్న పీడీఎస్ బియ్యంకు సంబంధించిన సరైన పత్రాలు లేనందున కిరాణ దుకాణం యజమాని సయ్యద్ నూర్‌పై 6ఏ కేసు నమోదు చేసి బియ్యంను సీజ్‌చేసి డీలర్ రామగిరి జ్యోతికి అప్పగించినట్లు తెలిపారు.

వివాదాస్పద గ్రామాలను సందర్శించిన ఆర్డీవో


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో లోకేశ్వర్‌రావు

కెరమెరి, మార్చి 23: మండలంలోని తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో గల వివాదస్పద గ్రామాలైన పరందోళి, మోఖంగూడ గ్రామాలను శనివారం ఆర్డీవో లోకేశ్వర్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్‌కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. అనంతం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఏరాష్ట్రంలో ఓటు వినియోగించుకుంటాని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ఓటు వేస్తామని తెలిపారు. ఆయనవెంట తహసీల్దార్ దత్తు ప్రసాద్, డీటీ సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

30వ తేదీ వరకు పెన్షన్ పంపిణీ: డీపీవో

ఆసిఫాబాద్, మార్చి 23: ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు అందించే ఆసరా పెన్షన్ ఈనెల30వరకు పంపిణీ చేస్తామని తపాలశాఖ అధికారి తెలియజేశారని డీపీవో సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షన్‌దారులు తమ పెన్షన్‌ను నేరుగా సంబంధిత తపాలశాఖ నుంచి పొందవచ్చన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 23: మండలంలోని ఎల్లారం కంచరగూడ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ బోయిని రాజ్‌కుమార్(28) మూడురోజుల కిత్రం అదృశ్యమవగా శనివారం అడప్రాజెక్టులో అతని మృతదేహం లభించింది. పోలీసుల కథనం ప్రకారం.. రాజ్‌కుమార్ ఆటో నడుపుతూ వచ్చిన డబ్బులతో మద్యం తాగేవాడు. మద్యానికి బానిస కావడంతో తల్లి దండ్రులు మందలించారు. దీంతో మనస్తాపం చెందిన రాజ్‌కుమార్ ప్రాజెక్టులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుడి తండ్రి అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ముగిసిన కుస్తీ, కబడ్డీ పోటీలు


కుస్తీ పోటీల్లో పాల్గొన్న మల్లయోధులు

కెరమెరి, మార్చి 23: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ జాతరలో నిర్వహిస్తున్న కుస్తీ, కబడ్డీపోటీలు శనివారం ముగిశాయి. పోటీల్లో మొత్తం 22జట్లు పాల్గొనగా విజేతగా టీఎంకే7 స్టార్ జట్టు గెలుపొందింది. ద్వితీయస్థానంలో లక్మెట్టిపేట, తృతీయస్థానంలో ఆదివాసీనగర్ జట్టు నిలిచింది. కార్యక్రమంలో ఆత్రం భీంరావు, పెందూర్ ఆనంద్‌రావు, నిర్వాహకులు దేవ్‌రావు, ఎల్లప్ప, శ్రీనివాస్, పి శ్రీనివాస్, ధర్ము, భరత్, జగన్నాథ్, జావీద్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



స్టోర్స్‌లో సమస్యలు పరిష్కరించండి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, మార్చి 23: శ్రీరాంపూర్ ఏరియా స్టోర్స్‌లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శులు కె వీర భద్రయ్య, ముష్కెసమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా పేర్కొన్నారు. ఈమేరకువారు శనివారం స్టోర్స్‌డీజీఎం యాదయ్యకు వినతిపత్రం అందించారు. మహిళా ఉద్యోగులకు, మినిస్ట్రీరియల్ సిబ్బందికివేర్వేరుగా వాష్‌రూమ్‌లు తదితరాలు ఏర్పాటుచేయాలన్నారు. డ్యూటీ సమయాన్ని మార్చాలని, మెటీరియల్ అందించే తేదీలు నిర్ణయించాలని తదితరాలు విన్నవించారు. కార్యక్రమంలో పిట్‌కార్యదర్శులు వంగ కుమారస్వామి, ఎడ్ల సమ్మయ్య, అఫ్రోజ్‌ఖాన్, అశోక్ పాల్గొన్నారు.

ఏసీ సౌకర్యం కల్పించండి..

శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో ఏసీ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి ముష్కెసమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం ఎస్‌వోటు జీఎం వి పురుషోత్తమరెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, శశిధర్, కళ్యాణి, అఖిలపాల్గొన్నారు.

వేసవిలో సౌకర్యాలు కల్పించాలి..

వేసవిని దృష్టిలో ఉంచుకొని కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా కార్యదర్శి వెంకటేశ్వర్లు, పిట్‌కార్యదర్శి బి రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు వర్క్‌షాప్ డీజీఎం రవీందర్‌కు పలుసమస్యలతో కూడినవినతిపత్రం అందించారు. చల్లనితాగునీరు, రోడ్లపై దుమ్ములేవకుండా ట్రాక్టర్లతో నీటిని చల్లించాలన్నారు. కార్యక్రమంలో బ్రహ్మచారి, రామస్వామి, మహేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ జెండానే కార్మికులకు అండ

- రాజకీయాలకు అతీతంగా నిలబడుదాం
- వర్కింగ్ కమిటీ సమావేశంలో మిర్యాల రాజిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, మార్చి 23: కార్మికుల హక్కుల సాధనలో రెండు దశాబ్దాలుగా పోరాడుతున్న గులాబీ జెండానే కార్మికులకు అండగా నిలబడుతుందని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం స్టీరింగ్‌కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని తిలక్‌నగర్‌లోని ఓప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో టీబీజీకేఎస్ నాయకుడు నూనె కొమురయ్య అధ్యక్షతన జరిగిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడారు. కార్మిక హక్కుల సాధనకు అవిశ్రాంతంగా పోరాడుతున్న టీబీజీకేఎస్‌ను లేకుండా చేయడం ఎవరితరం కాదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీబీజీకేఎస్ అత్యంత కీలక భూమిక పోషించిందని, 4కోట్ల తెలంగాణ ప్రజలకు మార్గదర్శకంగా నిలిచిందని రాజిరెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా కార్మికసంఘాన్ని పునఃనిర్మాణం చేస్తున్నామని ఈ సందర్భంగా రాజిరెడ్డి పునరుద్ఘాటించారు. గని స్థాయి నుంచి కేంద్రకమిటీ వరకు పటిష్టమైన నాయకత్వాన్ని నియమించుకుని ఎగిసి లేస్తామని చెప్పారు. సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మిక సమస్యలను వదిలి పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. టీబీజీకేఎస్ పునః నిర్మాణంతో పాటే సింగరేణి కార్మిక హక్కుల సాధన పోరాటాలను, సంక్షేమ చర్యలను అమలును ఎజెండాగా అవిశ్రాంతంగా పని చేస్తామన్నారు. గుర్తింపుసంఘంగా పనిచేసిన 11సంవత్సరాల కాలంలో 75హక్కులను సాధించి పెట్టామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో 11డివిజన్ల నుంచి సుమారు 120మంది టీబీజీకేఎస్ ప్రతినిధులు హాజరయ్యారు. ఇందులో మల్‌రాజ్ శ్రీనివాస్, మంగీలాల్, బడికెల సంపత్‌కుమార్, మేడిపల్లి సంపత్, మంద మల్లారెడ్డి, పెట్టం లక్ష్మణ్, పర్లపల్లి రవీందర్, వడ్డేపల్లిశంకర్, జాహెద్‌పాషా,తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నాయకుల రాజీనామాల ఆమోదం..

శనివారం గోదావరిఖనిలో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్‌కమిటీ సమావేశంలో టీబీజీకేఎస్‌కు గతంలో రాజీనామా చేసిన అధ్యక్షుడు బీ వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్లమల్లయ్య రాజీనామాలను ఆమోదిస్తూ తీర్మాణం చేశారు. ఈరాజీనామాలను వర్కింగ్‌కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా మిర్యాల రాజిరెడ్డి

తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం స్టీరింగ్‌కమిటీ చైర్మన్‌గా మిర్యాల రాజిరెడ్డిని ఎన్నుకున్నారు. శనివారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాజిరెడ్డిని కమిటీ చైర్మన్‌గా నియమిస్తూ తీర్మాణించారు. ఇదే సందర్భంలో గతంలో రాజీనామా చేసిన నాయకుల రాజీనామాలను ఆమోదించారు. టీబీజీకేఎస్‌కు నూతన కేంద్రనాయకత్వాన్ని ఎన్నుకునే వరకు యూనియన్ కార్యకలాపాలను, పునః నిర్మాణాన్ని స్టీరింగ్ కమిటీ నిర్వహించనున్నది.